## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:225 | గురువారం మార్చి 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## పశ్చిమాసియా యుద్ధంపై
# రాజకీయాలా



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు.

2లో..

## చిన్న వెంకన్న హుండీ లెక్కింపులో
# సేవకుడు చేతి వాటం.







మెటల్స్ స్కానర్ పరిరక్షణ లేకపోవడం సెక్యూరిటీ వ్యవస్థ లోపం ఉందని కొంతమంది భక్తులు?

ఆలయానికి ఎంతో భద్రత అయిన సీసీ కెమెరాలు పరిరక్షణలో లోపం ఏదైనా ఉందా ?

2లో..

చిన్న వెంకన్న ఆలయంలో భద్రత లోపం ఇంజనీరింగ్ అధికారులపై పూర్తి చర్యలు తీసుకోవాలి అని భక్తులు ?

## ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక.. సందడి చేసిన మంత్రి లోకేశ్



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ .. కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలతోపాటు మంత్రి లోకేశ్ హాజరయ్యారు. రామ్మోహన్ నాయుడి మాతృమూర్తి ఆయన్ను ఆశీర్వదించారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి ఆత్మీయంగా మాట్లాడారు. ఎంపీలందరినీ లోకేశ్ పేరుపేరునా పలకరించారు.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



**రాజ్ భవన్‌లో తెలుగులో ప్రమాణం సిఎం రేవంత్ తదితరుల హాజరు**

తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది.

## అమరావతిలో
# భారీ అగ్నిప్రమాదం

- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది



రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు.¸ ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు.

2లో..

## అగ్నిప్రమాదంపై విచారణ
### ఆదేశించిన హోంమంత్రి అనిత



2లో..

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు.

2లో..

## జగన్.. ఏపీ యువత, రాష్ట్ర అభివృద్ధిపై విద్వేషం ఎందుకు: మంత్రి లోకేశ్



అమరావతి: అభివృద్ధి వ్యతిరేక రాజకీయాలకు జగన్ మరోసారి తెరలేపారని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మొదట అమరావతిని వ్యతిరేకించారన్నారు. తర్వాత విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారని చెప్పారు. ఉద్యోగాలు సృష్టించే ఐటీ అభివృద్ధి కేంద్రాలపై పిటిషన్లు వేశారని మండిపడ్డారు. విశాఖ గూగుల్ ఏఐ హబ్‌పైనా కోర్టును ఆశ్రయించిందన్నారు. జగన్‌కు ఏపీ యువత, రాష్ట్ర అభివృద్ధిపై విద్వేషం ఎందుకని ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఈమేరకు లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## దివ్య క్షేత్రం భద్రాద్రి లో మార్చి 15వ తేదీ నిర్వహిస్తున్న గోదావరి నదీ హారతి సందర్భంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయండి.

### భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ మ్రిణాలి శ్రేష్ట



**జన సముద్రం న్యూస్ మార్చి 11 రామావఝుల. బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ఈనెల 15వ తేదీ ఆదివారంనాడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో హైదరాబాదుకు చెందిన శ్రీ వాగ్దేవి కళా సమితి వారు నిర్వహించు నాదోపాసన భక్తి సంగీతసాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ట ఒక ప్రకటనలో తెలిపారు.




సాయంత్రం 5:30 నుండి 6:30 గంటల వరకు ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి డాక్టర్ శ్రీమతి సింధుజ ద్వారా కూచిపూడి నృత్య ప్రదర్శన, సాయంత్రం 6:30 నుండి 7:00 గంటల వరకు నదీహారతి, 7:00 నుండి ప్రపంచ ప్రఖ్యాత గాత్ర విద్వాంసులు "ప్రియా సిస్టర్"విద్వాన్ శ్రీమతి షణ్ముఖ ప్రియా, శ్రీమతి హనీప్రియ సోదరీమణుల గాత్ర కచేరి జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఐ టి సి, సారపాక, కళ్యాణి గ్రూప్ (భారత్ ఫోర్ జి లిమిటెడ్), పూణే మరియు స్థానిక అధికారుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భక్తులు, సంగీత-సాంస్కృతిక అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైష్ణవి ఎంక్లేవ్ లో నూతనంగా నిర్మించిన పార్కును ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే

### కెపి.వివేకానంద్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 12**





కుత్బుల్లాపూర్ జీడిమెట్ల డివిజన్ వైష్ణోయి ఎంక్లేవ్ లో 50.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజల జీవన ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వైష్ణోయి ఎంక్లేవ్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, అనిల్, నరేందర్ రెడ్డి, జయం చారి, సిల్వర్ పార్క్, అర్చానా, ఫ్రూట్స్ ఎంక్లేవ్, శ్రీని ఎన్క్లేవ్ తో పాటు పలు కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గా కొండ ప్రవీణ్ కుమార్.

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 11:**



ఎస్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్ ను నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని చీరాల లో అంబేద్కర్ భవన్ లో జరిగిన హ్యూమన్ రైట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ కు సంబంధించిన విషయాలపై చర్చ వేదిక నిర్వహించారు అనంతరం కొంతమందికి పదోన్నతులు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా హ్యూమన్ రైట్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా కొండ ప్రవీణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీగా పవన్ కళ్యాణ్, కోఆర్డినేటర్ గా శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా ఉమెన్స్ వింగ్ సెక్రటరీగా మమతను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జనరల్ సోలమన్ రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ, ప్రజల పక్షాన ప్రజల కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.


## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



మొదటిపేజీ తరువాయి

అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

మొదటిపేజీ తరువాయి

అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోడీ అన్నారు.

ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

## చిన్న వెంకన్న హుండీ లెక్కింపులో సేవకుడు చేతి వాటం.

మొదటిపేజీ తరువాయి

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 11 ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రమోద కళ్యాణ మండపంలో బుధవారం హుండీలు నిర్వహించారు. హుండీల లెక్కింపులో సేవకు వచ్చిన తణుకు మండలం సూరంపూడి గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు 59 గ్రాముల బంగారాన్ని చోరీ చేసినట్టు ఆలయ అధికారులు గుర్తించి పోలీసులకు అప్పగించారు.దీనిపై ఆలయం అధికారులు పూర్తి ఎంక్వయిరీ చేసి ఆ భక్తుడు దాదాపుగా ఐదు సంవత్సరాలుగా సేవకుడుగా వస్తున్నాడు.గతంలో కూడా ఇటువంటి జరిగుంటాయని భక్తులు వాపోతున్నారు.ఏదేమైనా సరే చిన్న వెంకన్న ఆలయం పై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు అతి తక్కువ నియమాలు పాటిస్తున్నారని ,మరికొన్ని ఆరోపణలు ఎంతో భద్రత అయిన సెక్యూరిటీ సిబ్బంది మరియు హోంగార్డ్ నిర్లక్ష్యం ఎంతైనా ఉంది. దీనిపై సంబంధించిన సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన డీఎస్పీ పరిరక్షణలో లేకపోవడం వల్ల ఇటువంటి జరుగుతాయని అక్కడ సంబంధించిన ఎస్ ఓ

సూపర్వైజర్లు పూర్తికి గాలికి వదిలేసారని మరికొన్ని ఆరోపణలు సెక్యూరిటీ విభాగంలో పూర్తి నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని దీనిపై ఇంజనీరింగ్ అధికారి వారు పూర్తి చర్యలు తీసుకోవాలని మరి భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు. మెటల్స్ స్కానర్ ఆలయం ఉపయోగించుకోవడం ఇటువంటి జరుగుతాయని మరికొన్ని ఆరోపణలు అధికారులు పూర్తి చర్యలు తీసుకుని స్వామివారి సొమ్ము కాపాడగలరని భక్తులు కోరుతున్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు

మొదటిపేజీ తరువాయి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11**



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మహబూబాబాద్ మండలంలోని ఆనంతారం కురవి మండలంలోని పిల్లి గుండ్ల తండా, బలపాల, డోర్నకల్ మండలంలోని ముల్కాలపల్లి, టేకుల తండా, గుర్రాల కుంట తండా, రావిగూడెం మరియు సీరోలు మండలంలోని మన్నెగూడెం గ్రామాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, డిటిఎఫ్ మహబూబాద్ ఎస్టిఎఫ్ - హైదరాబాద్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది

దాడుల్లోఈక్రింది ప్రాపర్టీ సీజ్ చేయటం జరిగింది

(49) లీటర్ల సారాయి .

(900) లీటర్ల చక్కెర పానకం.

(10)కేజీల నల్ల బెల్లం.

(20) కేజీల పటిక.

(02) ద్విచక్ర వాహనాలు.

### ముద్దాయిలవివరాలు:

ఎడ్ల ఎల్లా బాయ్ గ్రామం అనంతారం.భూక్య నగేష్ గ్రామం పిల్లి గుండ్ల తండా గోపదేశి నాగభూషి గ్రామం ముల్కాలపల్లిషేక్ సోంద్ సాహెబ్ గ్రామం ముల్కాలపల్లి. ఈర్ల రమేష్ గ్రామం రావి గూడెం పూజల భవాని గ్రామం మన్నెగూడెం కాసాని సులోచన గ్రామం మన్నెగూడెం గోగుల ఉమారాణి గ్రామం మన్నెగూడెం నునావత్ అభిరామ్ గ్రామం గుర్రాల కుంట తండా. బానోత్ ప్రియాంక గ్రామం టేకుల తండా ధరం సోత్ రాజేందర్ గ్రామం బలపాల. ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీఐ. లు జి . చిరంజీవి, సిహెచ్. నీరజ, సిహెచ్ . నాగేశ్వరరావు,ఐ . అశోక్ కుమార్, జి . చంద్రశేఖర్ మరియు ఎస్సై లు ఆర్ . కిరీటి, సాయికిరణ్ మరియు హెడ్ కానిస్టేబుల్ మధు, యాదగిరి రాజు, బాలు కానిస్టేబుళ్ళు యాదగిరి, వెంకటనర్సయ్య, ముఖేష్, సుమన్ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత,





- మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు,
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 11, 2026:**

మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని, అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, జైపూర్ మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో భారీ అవినీతి?

**- పంచాయతీ కార్యదర్శుల దోపిడీపై పెరుగుతున్న ఆరోపణలు...**

**మెదక్ /కొల్చారం, మార్చి11(జనసముద్రం న్యూస్ ):-**




గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు నేటి పరిస్థితుల్లో ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, ఆ నిధులు నిజంగా గ్రామాల అభివృద్ధికి చేరుతున్నాయా అనే ప్రశ్న ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల అవినీతి గురించి అనేక ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. తవ్వుతున్న కొద్దీ మరిన్ని అక్రమాలు బయటపడుతున్నాయని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామం నుండి మండల స్థాయి వరకు? గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఈ అక్రమాల్లో గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పలువురి ప్రమేయం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై స్థానిక నాయకులు మౌనం పాటించడం కూడా ప్రజల్లో అనేక సందేహాలకు దారి తీస్తోంది. నిధులవినియోగంపై అనుమానాలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు మధ్యలోనే మాయమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, పచ్చదనం, తాగునీరు వంటి అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కాకుండానే ఖర్చు చూపిస్తున్నారా అనే ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నారు. కొన్ని గ్రామాల్లో తీవ్ర విమర్శలు స్థానికంగా వరిగుంతం , పైతర, తుక్కాపూర్, కొల్చారం వంటి గ్రామాల్లో కూడా ఇలాంటి అక్రమాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రతి గ్రామాన్ని పరిశీలించినా అభివృద్ధి పనులలో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఒంటరిగా పోరాడుతున్న యువకుడు ఈ అక్రమాలపై ప్రశ్నిస్తూ, పారదర్శకత కోరుతూ ప్రశాంత్ తేజా అనే యువకుడు ఒంటరిగా పోరాటం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులపై సమాచారం సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారని తెలుస్తోంది. ప్రజల్లో అయోమయం ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు తీవ్ర అయోమయంలో ఉన్నారు. నిజంగా అభివృద్ధి జరుగుతుందా? లేక నిధులు మధ్యలోనే మళ్లుతున్నాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విచారణ అవసరమా? గ్రామపంచాయతీల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పారదర్శకతను తీసుకురావాలని కోరుతున్నారు.

# ప్రజల సమస్యలు పట్టించుకునే వాడే నిజమైన నాయకుడు....

**- ఎన్నికల సమయంలోనే పలకరింపులు.. తర్వాత కనిపించని ప్రజాప్రతినిధులు అంటూ గ్రామస్తుల ఆవేదన....**

**మెదక్ /కొల్చారం, మార్చి11( జనసముద్రం న్యూస్ ):-**



ఆపదలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకుడే నిజమైన నాయకుడు కావాలని కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఇంటింటికీ వచ్చి పలకరింపులు చేస్తూ “అమ్మ బాగున్నావా... తాత పింఛన్ వస్తుందా...” అంటూ ఆప్యాయంగా మాట్లాడతారని, కానీ ఎన్నికలు పూర్తయ్యాక తిరిగి చూసే నాయకులు చాలా తక్కువగా ఉన్నారని వారు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం రైతులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. రైతుబంధు రాకపోవడం, యూరియా కోసం రైతులు పడరాని తిప్పలు పడుతున్నా ఒక్క నాయకుడైనా వచ్చి రైతులను పలకరించిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపీటీసీ ఎన్నికలు సమీపిస్తే మాత్రం మళ్లీ వారం రోజుల ముందే ఇంటింటికీ తిరిగి “బాగున్నారా” అంటూ పలకరింపులు మొదలవుతాయని, కానీ తమకు నాయకుల ఆస్తులు కావాలని కాదు, తమ సమస్యలను పరిష్కరించాలనే కోరుకుంటున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. రైతుల సమస్యల సమయంలో స్పందించి ఆదుకునే నిజమైన నాయకత్వం కావాలని కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఎయిర్టెల్ టవర్ నిర్మాణం జనవాసాల మధ్య వద్దే వద్దు






**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 11**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోగ్రామానికి దూరంగా నిర్మించుకోండిగ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట టెంట్ వేసి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన గ్రామ ప్రజలు5, 6, 7 వార్డుల ప్రజలు జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం వద్దే వద్దని గ్రామానికి దూరంగా నిర్మించుకొండని కార్యాలయం ఎదుట టెంట్ వేసుకొని బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, ఇండ్ల మధ్యల ఎయిర్టెల్ టవర్ నిర్మిస్తే ప్రజలు పిట్టలలాగా రాలిపోతారు అంతేకాకుండా సెల్ఫోన్ టవర్లు నిర్మించడం వలన పక్షులు కూడా కనబడకుండా పోయాయి టవర్ రేడియేషన్ వలన పిల్లలకు గర్భవతులకు వినికిడి శబ్దం లేకుండా రోగాల బారిన పడతారు అందుకని జనాలు నివసించే చోట టవర్ వేయవద్దని గ్రామ ప్రజలు కోరుచున్నారువారికి మద్దతుగా గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు బడే రమేష్ ఉచ్చిడి పవన్ రెడ్డి గట్ల మహిపాల్ రెడ్డి లు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎయిర్టెల్ టవర్ జనవాసాల మధ్య నిర్మించడానికి గ్రామపంచాయతీ ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆరవ వార్డులోని తడకమండ్ల కరుణాకర్ రెడ్డి కి చెందిన ఖాళీ స్థలంలో ఎయిర్టెల్ సమస్థ ఉద్యోగులు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు, జన వాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మించవద్దని రేడియేషన్ వల్ల ప్రజల ఆరోగ్యాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్మాణం వద్దంటున్నామని టవర్ గ్రామ ప్రజలకు అవసరమే కాని గ్రామానికి దూరంలో నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని ఆయన అన్నారు, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ ఎంపీడీవో ఎస్సై సీఐ ల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, ఇప్పటివరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వనందున బుధవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగిందని జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం నిలిపివేస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని 5, 6, 7 వార్డుల ప్రజలు ప్రకటించారు ఇప్పటికైనా కలెక్టర్ అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేసేంతవరకు దీక్ష కొనసాగిస్తామని తెలిపారు

# మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ::

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11**



మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని, సూచించారు,సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి స్వయంగా ఫైళ్లను పరిశీలించారు, వివిధ పనుల దరఖాస్తుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు,

మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా గోదుగుశికారి కృష్ణ యాదవ్ 6వ వర్ధంతి

**మల్కాజిగిరి, 11 మార్చి (జనసముద్రం న్యూస్):**



మిర్యాలగూడ డివిజన్ మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ గోదుగుశికారి కృష్ణ యాదవ్ 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన కుమారులు గోదుగుశికారి శ్రవణ్ యాదవ్, గోదుగుశికారి అరవింద్ యాదవ్, గోదుగుశికారి నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి మిర్యాలగూడ డివిజన్ అంతటా బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేసి స్వర్గీయ గోదుగుశికారి కృష్ణ యాదవ్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం మల్కాజిగిరి కుడలి వద్ద ఆయన స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి స్మారక సభ నిర్వహించి ఆయన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జి. రామకృష్ణ, జె. శ్రీరామ్ యాదవ్, మనోజ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే రాజేందర్, మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు టి.ఎన్. కృష్ణ గౌడ్, మురళీధర్, నుచ్చు వీరేశం యాదవ్ (మాజీ హుడా డైరెక్టర్), పెరుమాళ్, డేనియల్, అశోక్, భాను యాదవ్, క్రాంతి యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు సంతోష్ రామ్‌దాస్ ముదిరాజ్ తదితర సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది,

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 11, 2026:**





తెలంగాణరాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెన్నూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డి సి సి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్ పర్సన్ పాపిరెడ్డి, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణం గల రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో 23 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంలో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటులో భాగంగా భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి డిపో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు ప్రస్తుతం నడిపిస్తున్న బస్సులకు అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో నీటి పారుదల ప్రాజెక్టు ఏర్పాటు, ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చేపడుతున్న చర్యలలో భాగంగా అమృత్ పథకం అమలు చేస్తూ నీటి ట్యాంకులు, పైప్ లైన్ ల పనులు కొనసాగుతున్నాయని, తద్వారా ఇంటింటికి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా 45 కోట్ల రూపాయల ప్రతిపాదనలతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే చేపడతామని, ఈ క్రమంలో వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో నగర అభివృద్ధి నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడతామని, చెన్నూర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతు సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన పంట మెలకువలు, పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటల సాగు, పంట ఉత్పత్తుల విక్రయం ఇతర అంశాలలో రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సభ్యులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం, పత్తి ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నేపథ్యంలో జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష పాడ్, పెన్నులను పంపిణీ చేసి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ మండలం పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనశాల, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటి పోతున్న భూగర్భ జలాలు ఇసుక తవ్వకాలపై రైతుల అభ్యంతరాలు రాత్రిపూట ఇసుక తవ్వకాల పై దృష్టి పెట్టాలంటున్న రైతులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 11**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర,హరిదాస్ నగర్ గ్రామాల మధ్య గల చిట్టి వాగులో మంగళవారం రాత్రి ఇసుక మాఫియా రెండు ట్రాక్టర్లలో ఆక్రమంగా ఇసుక తరలించుక పోతుండగా అదే గ్రామానికి చెందిన సమీప పోలాల రైతులు పట్టుకొనే ప్రయత్నం చేశారు,అట్టి ట్రాక్టర్లలో లోడ్ చేసిన ఇసుక ను ట్రాక్టర్ నెంబర్ లతో సహా సెల్ ఫోన్లో రికార్డు చేసి పోలీస్ 100 డయల్ నెంబర్ కు స్థానిక విలేకరులకు ఫోన్ చేయగా ఇద్దరు పోలీసులు మంగళవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఘటన స్థలానికి చేరుకునే లోగా టి జి 23 టి 2085 టి ఎస్ 17 టి 4887 నెంబర్ ట్రాక్టర్లు ఇసుక లోడ్ లతో పారిపోయారు

చిట్టీ వాగు నుండి అదికారులు అనుమతులు ఇవ్వకున్న ఇసుక మాపియా తరచుగా అదికారుల




కళ్ళుగప్పి ఆక్రమంగా ఇసుక తరలించుకపోవడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి “మా పోలాలకు నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని చిట్టి వాగు సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

సెల్ ఫోన్లో రికార్డు చేసిన ఆదారాలతో బుధవారం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అదికారులకు ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు

# వచ్చే ఎన్నికల కోసం కాకుండా










**●వచ్చే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వాడే నాయకుడు: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**●ప్రతి మహిళకు గౌరవం, భద్రత, ఆర్థిక బలం కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నాం**

**జన సముద్రం న్యూస్ మర్చి 11.దేవరకొండ. జిల్లా నల్గొండ**

పిఎ పల్లి మండలంలోని రంగారెడ్డిగూడెం, మేడారం గ్రామాలలో.ఎన్ ఆర్ జిఈ ఎస్. నిధుల నుండి మంజూరైన 10.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

అంగడిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

పిఎ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది.

పిఎ పల్లి మండలంలోని పిల్లిగుండ్ల తండా, రాంపురం గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.పిఎ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మహిళా సమాఖ్య సంఘ భవనం మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు.గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి ఉ దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముత్యాల సర్వయ తో పాటు వందల మంది నాయకులు

**జన సముద్రం న్యూస్ మర్చి 11 దేవరకొండ. జిల్లా నల్గొండ**





కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు ముత్యాల సర్వయ్య తోపాటు వందలాది మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాట్లాడిన.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పరిపాలన చేస్తోంది.రైతులకు రైతుబంధు వెయ్యకుండా రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వంపదేళ్లలో రైతులకు ఏ ఇబ్బంది కాకుండా కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతులను ఆదుకున్నారురైతుబంధు డబ్బులను ఎగ్గొడుతూ దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి పబ్బం గడుపుతున్నడు రేవంత్ రెడ్డిప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులకు స్వర్ణయుగం, అన్నదాతలు చాలా సంతోషంగా జీవించారు ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోసా పడుతున్నారుయూరియా, కరంట్, నీళ్లు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది.కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయితే..

రేవంత్ రెడ్డి విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి, అభివృద్ధి అంటే ఏంటో దేశానికే చూపించిన దార్శనికుడు కేసీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా.రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం. సంక్షేమ పథకాలన్నింటికీ కోత పడింది.నల్లగొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బట్టబయలైందిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవు.ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కూడా రావడం లేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభకు సిద్దరామయ్య ని తీసుకొచ్చి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపింది.వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ అని చెప్పి రాహుల్ గాంధీ మాయమాటలు చెప్పారు. ఏటా రూ. 15,000 రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.ఇలా అన్ని వర్గాలను మోసం చేసింది.గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2,000 చేశారు. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్‌లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 28 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు.మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్‌లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలి.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు.యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు.కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలి

## ప్రజల నమ్మకమే నా వారి సంక్షేమమే నా లక్ష్యం దేవరకొండ ఎమ్మెల్యే :

## నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ మర్చి 11దేవరకొండ. జిల్లా నల్గొండ**

గుడిపల్లి మండలంలోని సింగరాజు పల్లి, కోదండాపురం గ్రామాలలో 20లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మనో వికాసం సాధించాలి::

## మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11**





మహబూబాబాద్

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్ ఆదేశాల ప్రకారం, నెల్లికుదురు మండలంలోని ఎస్. సి. బాలుర వసతి గృహన్ని నెల్లికుదురును మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న సందర్శించి, విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్యం అవగాహన చేయాలని తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని, సకల చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ అధికారి ఎల్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ కొండ తండా ప్రజల త్రాగునీటి దాహార్తికి శాశ్వత పరిష్కారం.

**●కాంగ్రెస్ నాయకులు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

బుధవారం.శంకర్ కొండ తండాలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1,50,000/-(లక్ష యాభై వేలతో) ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్. ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ.

నేను నియోజకవర్గంలో నా ప్రయాణం మా ఉమ్మడి గ్రామ పంచాయతీలో(చౌదర్పల్లి) భాగం అయిన శంకర్ కొండ తండా నుండే ప్రారంభించానని,గత పర్యటనలో దాదాపు రూ.15 లక్షలతో సి.సి రోడ్లు మొదలగు పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని,ముఖ్యంగా రక్షిత త్రాగు నీటి సౌకర్యం ముఖ్యమైంది అని,అందులో భాగంగానే చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు



ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని,నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని మా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి తండాలో ప్రజలకు రక్షిత త్రాగు నీరు అందించే ప్రయత్నంలో భాగంగానే. శంకర్ కొండ తండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ వాటర్ ప్లాంట్ గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యభగత్,సంద్రలగడ్డ మొదలగు తండాలకు కూడా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యిందని తెలియజేశారు..

నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ.మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డి .ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా శంకర్ కొండ తండాలో నుండే సుంకిరెడ్డి.ప్రయాణం ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని,మా గ్రామంలో గతంలో కూడా రూ.15 లక్షల తో రోడ్ల నిర్మాణానికి సహకారం అందించి తండా అభివృద్ధిలో భాగం అయ్యారని,ప్రస్తుతం మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు లక్షా యాభై వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా త్రాగు నీటి దాహార్తి తీరుస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

సర్పంచ్ ఇస్లావత్ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్,మాజీ సర్పంచ్ నారాయణ పలుగుతండ సర్పంచ్ రమేష్ నాయక్ మరియు శంకర్ కొండ వార్డు సభ్యులు కళ్యాణ్,గాన్సీరామ్,రవి,గోపాల్, రత్ని,బుజ్జి. తదితరులు పాల్గొన్నారు.

# మహిళలలు ఆర్థిక అంశాల పై పట్టు సాధించాలి....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి11( జనసముద్రం న్యూస్):-

మహిళలకు ఆర్థిక అంశాల పై పట్టు రావడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చని తెలిపారు.మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపర్చే





దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆర్థిక స్వతంత్రం సాధించాలని పిలుపునిచ్చారు.

**-నర్సాపూర్ ఏం ఎల్ ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...**

మహిళకు,పురుషులకు గతంలో చాలా వ్యత్యాసాలు ఉండేవని, ఓటు హక్కు కూడా లేదని, వీటిపై చాలామంది మహిళల పోరాటం వల్ల మహిళలకు హక్కులు కల్పించబడ్డాన్నారు.

గతంలో మహిళా కమిషనర్ గా ఉండి పురుషులకు మహిళల హక్కుపై అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు.మహిళలు బలహీనులుకాదు ,బలవంతులన్నారు. మహిళలు అవకాశాలను అందింపుచ్చుకోవాలన్నారు. మహిళలకు నమ్మకం, ఆత్మవిశ్వాసంముఖ్యమన్నారు.మహిళలకు మహిళాచట్టాల పై అవగాహన కల్గి ఉండాలన్నారు.

అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలనిఆకాంక్షించారు.అనంతరం మహిళలకు శాలువ,మెమెంటో తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి

డి డబ్ల్యు హేమ భార్గవి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి, విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ , కార్యదర్శి రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్త్రీలు, పిల్లలను హింసిస్తున్న యుద్ధోన్మాదం నశించాలి.

**టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11

మహబూబాబాద్ జిల్లా

యుద్ధం ఎక్కడ జరిగినా ముందుగా దౌర్జన్యాలకు గురయ్యేది, హింసకు బలయ్యేది స్త్రీలు, పిల్లలేనని యుద్ధం ఒక ఉన్మాదమని అది నశించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు. మార్చ్ 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో మహిళా సదస్సు నిర్వహించారు. జిల్లా కౌన్సిలర్ ఎస్. హైమ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని సాకుగా చూపి యుద్ధానికి దిగుతున్న సామ్రాజ్యవాద దేశాలు మారణహోమానికి పాల్పడుతున్నాయని అన్నారు. ఉగ్రవాదం కంటే యుద్ధోన్మాదం ద్వారా ఎక్కువ హింస జరుగుతుందని, ఇరాన్ లో పాఠశాలపై దాడులు చేసి 165 మంది పసిపిల్లలను






పాశవికంగా హత్య చేయడమే అందుకు నిదర్శమని అన్నారు. తీవ్రవాదులు కూడా పిల్లలపై దాడులు చేయరని, యుద్ధోన్మాదులు తీవ్రవాదులను మించిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. యుద్ధం ఎక్కడ జరిగినా దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలపై, ప్రతీ ఒక్కరిపై పడుతుందని కాబట్టి ప్రతీ ఒక్కరు యుద్ధాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. సదస్సుకు హాజరైన ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ మతం, సనాతన సంప్రదాయం పేరుతో కూడా మహిళలపై హింస, అణచివేత పెరుగుతుందని అన్నారు. వీటిని నిరోధించడానికి ఉపాధ్యాయులు, మేధావులు ప్రయత్నించాలని కోరారు. ఇంకా ఈ సదస్సులో సీనియర్ నాయకులు కె.గిరిజ, హరిణి, కె.విజయ మాట్లాడారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బలాస్టి. రమేష్ పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ చుంచు. శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి. ఉపేందర్ సీనియర్ నాయకులు సోమ. విష్ణువర్ధన్ బి. అంజయ్యగుడిబోయిన . వెంకటేశ్వర్లు కె . గిరిజ, డి.పద్మ మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గణపురం బిక్షపతి సారెడ్డి. రామలింగారెడ్డి సిరోల్ మండల అధ్యక్ష కార్యదర్శులు సజ్జనం విద్యాసాగర్ అక్కెనపల్లి బాబురావు నెల్లికుదురు మండల అధ్యక్షులు వై. యాకయ్య బయ్యారం మండల కార్యదర్శి యం. భావుసింగ్ ఎష్ట. శ్రీనివాస్,సోమ. రవి, ధనుంజయనాయుడు, సజ్జనం. వెంకటేశ్వర్లు, గందసిరి.మురళి, సబిత, పి. హరిణి, కె. లక్ష్మీ, సత్యవతి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న సిఐ కి సన్మానం

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించి. బదిలీపై తలకొండపల్లి ఎస్ హెచ్ ఓ గా వెళ్తున్న జానకిరామ్ రెడ్డిని బుధవారం ఆమనగల్లు సర్కిల్ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువల సత్కరించి అభినందించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు. 11 నెలలుగా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎన్నో విశేష సేవలు అందించాలని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు



# 58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని కలెక్టరేట్ ర్యాలీ ధర్నా వినతి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 11




మహబూబబాద్ జిల్లా

58 జీవోలో అప్లై చేసి సర్వే చేసిన పేదల ఇండ్లకు పట్టాలి వాళ్ళని ఇంటి నెంబర్లు ఇవ్వాలని కాలనీలలో కరెంటు సైడ్ డ్రైనేజీ రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కాలనీలలో అంగన్వాడి కేంద్రాలను ప్రైమరీ స్కూల్ లను ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో కొరివి గేట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రము కలెక్టర్కు సమర్పించడం జరిగింది అనంతరం కార్యక్రమముకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ పట్టణంలో కూలి పనులు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలు గత 15 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుండగా 58 జీవో ప్రకారంగా అనేక దపాలుగా కాలేళ్ల పేదల ఇండ్ల స్థలాలను సర్వేలు చేశారు కొంతమందికి ఎన్నికల ముందు పట్టాలు ఇవ్వగా మరికొంతమందికి పట్టాలు ఇవ్వలేదు పట్టాలు లేకపోవడం వలన ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో పేదల ఇండ్లకు రావలసిన కరెంటు సౌకర్యం లేక మంచినీటి సౌకర్యం లేక రోడ్డు డ్రైనేజీ లేక తీవ్ర సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మహబూబాబాద్ పట్టణంలోని పేదలు వేసుకున్న సామ పూలక్క నగర్ దొరన్న నగర్ బట్టు అంజయ్య నగర్ ప్రగతి నగర్ మాధవన్న నగర్ పైలవాసు దేవరావు నగర్ కాలనీలలో సర్వే నిర్వహించిన పేదల ఇండ్లకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని గత అనేకసార్లు అధికారులకు విన్న వించిన స్పందించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సర్వే చేసిన ఇండ్లకు తక్షణమే పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు

కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సామ పాపయ్య పర్వత కోటేష్ మండల నాయకులు కుక్క మూడి యాకయ్య గుండెల కృష్ణ కుక్కమూడి అనిత శివారపు శారద అలీ యాకాంబరం కల్పన మునిత కందుకూరి శ్రీనివాస్ ధర్మారపు ముత్తయ్య జ్యోతి సునిత సుజాత షాబుద్దీన్ తదితరులతోపాటు 200 మంది ప్రజలు పాల్గొన్నారు

# ఎస్టీ బాలికల హాస్టల్ సమస్యలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వెల్దండ, మార్చి, 12 (జనసముద్రం న్యూస్)

మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్లో నెలకొన్న పలు సమస్యలను నెలకొన్నాయని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్ ఇటీవలే జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.సర్పంచ్ ఇచ్చిన సమాచారంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మండల గిరిజన గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, తాగునీరు, ఆహారం, పరిశుభ్రత, వసతి తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని



సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. విద్యార్థినుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించినట్లు,హాస్టల్లో ఉన్న లోపాలను వెంటనే సరిచేసి విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్ కలిసిన తల్లోజు ఆచారి

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా. రాజ్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి.

ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి గవర్నర్. అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# సిమ్మయ్య సాగర్ మృతి పట్ల సంతాపం తెలిపిన సర్పంచ్ కాశగోని వెంకటయ్య

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్**

**అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు**

చింతపల్లి, మార్చి 11 : జనసముద్రంన్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామానికి చెందిన సిమ్మయ్య సాగర్ మృతి పట్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.సిమ్మయ్య సాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే ధైర్యం కలగాలని దేవుడిని ప్రార్థించారు.గ్రామ ప్రజలు, బంధువులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని మృతుడికి కన్నీటి నివాళులు అర్పించారు.





# భీముని కుంట చెరువును సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతాం ఆర్కెపూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 12**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భీముని కుంట చెరువు అలుగును తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జి హెచ్ ఎం సి జలమండలి, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం రోజున భీముని కుంట చెరువు ను పరిశీలించడం జరిగినది అని, చెరువు ను త్వరలోనే సుందర శోభితవనం గా తీర్చిదిద్దుతామని , భీముని కుంట చెరువు ఇన్ లెట్ మరియు ఔట్ లెట్ స్థితిగతులను పరిశీలించడం జరిగినది అని,



భీమునికుంట చెరువు అలుగు ను పరిశీలించి ,అలుగు వద్ద చెత్త , చెదారం పెరుకుపోవడం వలన నీటి ప్రవాహం సాఫీగా సాగక, మురుగు నీటి వ్యవస్థ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని , అలుగు వద్ద పెరుకపోయిన చెత్త చెదారం ను వెంటనే జేసీబీ సహాయంతో అలుగు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం జరుగుతుంది అని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలని , నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.

చెరువులో మురుగు నీరు కలవకుండా చూడలని చెరువు చుట్టూ మురుగు నీటిని మళ్లించేలా యు జి డి పైప్ లైన్ ద్వారా చేపట్టాలని అవసరమైన చోట మ్యాన్ హోల్ లను పునరుద్ధరించాలని, మ్యాన్ హోల్ లలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , చెరువు ను త్వరలోనే సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని , చుట్టూపక్కల కాలనీల వాసులకు ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు

అదేవిధంగా కాలనీల అభివృద్ధి కి కృషి చేస్తానని కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని గాంధీ తెలియచేసారు.

ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డి ఈ నరేందర్, ఏ ఈ సర్వేశ్, జలమడలి అధికారులు డీ జీ ఎం శ్రీనివాసరాజు,మేనేజర్ విలియం ప్రకాష్, జి హెచ్ ఎం సి అధికారులు డి ఈ మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ మరియు నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 11, 2026:**





జనాభా లెక్కల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి మంచిర్యాల జిల్లాలోని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనాభా లెక్కల విధులను సక్రమంగా నిర్వహించాలని, తద్వారా ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వానికి అవగాహన వస్తుందని తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగం, ఇతర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో జనాభా గణనను నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోప రహితంగా పూర్తి చేయాలని, జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అభివద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని, 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల భవనాలు, కుటుంబ వివరాలను, 2వ దశలో వ్యక్తిగత వివరాలను సేకరించడం జరుగుతుందని, దేశంలోనే తొలిసారిగా డిజిటల్ పద్ధతి ద్వారా జనాభా గణనను పూర్తిగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జనాభా గణనలో అందరూ పాల్గొని వాస్తవ వివరాలను వెల్లడించాలని, ఎవరి వివరాలు బహిర్గతం కాకుండా, సర్వర్లో నేరుగా నిల్వ ఉండేలా సాంకేతికతను ఉపయోగించడం జరుగుతుందని తెలిపి. స్వీయ ప్రకటన చాలా ముఖ్యమని, అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేయాలని, అధికారులు ప్రతి రోజు జనాభా గణన ప్రక్రియను సమీక్షించాలని, నిర్ణీత కాలపరిమితి లోపు జనాభా గణన ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జనాభా గణన ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తీదేడు భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగింపు

- **బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు**
- **తులం బంగారం లక్కీ డ్రా విజేతగా కలగొని అంకులమ్మ చిన్న మల్లయ్య**

**చింతపల్లి, మార్చి 11: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**





చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు వినూత్నంగా 500 వందలు కొట్టు -- తులం బంగారం పట్టు అనే లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ డ్రాలో 686 నంబర్ టికెట్ గెలుచుకుని తీదేడు గ్రామానికి చెందిన కలగొని అంకులమ్మ చిన్న మల్లయ్య విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా విజేత కలగొని చిన్న మల్లయ్య దంపతులను గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ శాలువాతో సన్మానించి తులం బంగారం అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ ప్రజలు, నిర్వాహకులు మరియు భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# యస్.టి.యు ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయినిలకు ఘనంగా సన్మానం

- **స్త్రీ లు ఎక్కడ గౌరవింపబడతారో**
- **అక్కడే దేవతలు పూజలు అందుకుంటారు**
- **యస్.టి.యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 మార్చి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి లో మహిళా ఉపాధ్యాయినిలు వాణి,సంజన, శ్రుతకీర్తి మరియు సి.ఆర్.పి. వనిత లను యస్ టీ యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ సుఖసంతోషాలు కలుగుతాయని, ఒక స్త్రీ విద్యా వంతురాలు ఐతే ఇంటిని మరియు సమాజాన్ని మార్చే శక్తి కలిగి వుంటుందని పేర్కొనడం జరిగింది. సాన కిషన్ మాట్లాడుతూ మన సనాతన ధర్మంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని, మనం ఎవరినైనా ఆహ్వానించేటప్పుడు శ్రీమతి శ్రీ అని రాస్తామని, అదేవిధంగా మనం దేవతలను కొలిచేటపుడు రాధాకృష్ణులు, లక్ష్మీ నరసింహస్వామి, సీతారాములు అని ప్రస్తావిస్తాం అని తెలిపారు. స్త్రీని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సన్మాణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, పవన్ ప్రసాద్, కుమార స్వామి మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలోని ఇటుకల బట్టీల్లో ఖాళీ బూడిదవుతున్న మహా వృక్షాలు....

- **చర్యలు తీసుకొని ఫారెస్ట్ అధికారులు.....**
- **రాత్రి వేళల్లో అడవిలోని వృక్షాలను నరికి ఇటుక బట్టీలకు తరలింపు ...**
- **జిల్లా కలెక్టర్ దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలి.**
- **ఇటుకల వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బట్టీలను మూసివేయాలని స్థానికుల డిమాండ్..**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**






అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని పలు ఇటుకల బట్టీలకు రక్షిత అడవిలోని పెద్ద పెద్ద వృక్షాలను ఇటుక బట్టీల వ్యాపారులు ఇటుకలు కాల్చేందుకు పచ్చని చెట్లను నరికి అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ప్రధానంగా మండలంలోని తుమ్మలచెరువు,భీముని గుండం కొత్తూరు ,రామవరం, సీతారామపురం ,బిజీ కొత్తూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇటుకలను కాల్చేందుకు ఎంతో అవసరమైన కర్రను అతి సులువుగా అనుమతులు లేని బట్టీలకు రాత్రి సమయంలో పచ్చని చెట్లను నేలకూలుస్తూ ఇటుకలు కాల్చేందుకు రాత్రికి రాత్రే తరలిస్తున్నారని స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. పర్యావరణ సమతుల్యానికి పెనుముప్పు కలిగిస్తూ కాలుష్యాన్ని రాజేస్తున్న ఇటుక బట్టీల పై ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటుకలను తయారు చేసేందుకు ప్రధానంగా నీరు బంక మట్టి అడవి కలప కర్ర చాలా అవసరమై ఉంటుంది. వీటిని చాలా సులువుగా కొల్లగొట్టేందుకు ఇటుకల వ్యాపారులు అడవికి దగ్గర్లో ఏజెన్సీ ప్రాంతంలో తుమ్మల చెరువు భీముని గుండం కొత్తూరు రామవరం సీతారామపురం ,బిజీ కొత్తూరు ప్రాంతంలో వీటిని ఏర్పాటు చేసి చాలా సులువుగా సహజ వనరులైన అడవి కలప తుమ్మలచెరువు నీరు మట్టిని యదేచ్చగా వాడుకుంటూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తూ పర్యావరణాన్ని కాలుష్య కోరల్లో చిక్కుకునేలా చేస్తూ అక్రమ సంపాదన ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

పచ్చని చెట్లను అడవిని ధ్వంసం చేస్తూ అక్రమంగా ఇటుక బట్టీలకు పచ్చి కర్రను తరలిస్తున్న ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైనుంచి కింది స్థాయి వరకు ఫారెస్ట్ అధికారులకు మామూళ్లు అందుతున్నాయి కాబట్టే చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ మధ్య మొండికుంట మల్లెలమడుగు గ్రామాల్లో ఇండ్ల మధ్యలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను కూడా ఇటుకల బట్టిల వ్యాపారులు వదలడం లేదని కాసేపు ఎండకు సేద తీరెందుకు ఉన్న కాస్త నీడను ఇస్తున్న వృక్షాలను అడ్డు తొలగిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. పెద్ద పెద్ద మహావృక్షాలు కళ్ళముందే రక్షిత ఫారెస్ట్ లో నేల రాలుతున్న చర్యలు తీసుకోవడం లేదని, ఇటుక బట్టీల వ్యాపారులు ఇచ్చే అక్రమ సొమ్ముకు అలవాటు పడి అడవిని యదేచ్ఛగా ధ్వంసం చేస్తున్న చర్యలు తీసుకోకుండా ఫారెస్ట్ అధికారులు నిద్రమత్తులో ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇటుక బట్టీలను అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. మామూలుగా అయితే ఇటుక బట్టీల నిర్వహణకు రెవిన్యూ శాఖ ద్వారా (నాల) నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అనుమతి తప్పనిసరి, అదేవిధంగా మైనింగ్, కార్మిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సెంట్రల్ గ్రీన్ ట్రిబ్యునల్, ఇరిగేషన్ శాఖల అనుమతులు పొంది

ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి ఇటుకలను తయారు చేయాలి. కానీ అశ్వాపురం మండలంలో అనుమతులు లేకుండా ఇటుకలు తయారు చేస్తూ సహజ వనరులను కొల్లగొడుతూ ఇటుకల వ్యాపారం నిర్వహిస్తున్నారు. సహజ వనరుల వినియోగం ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కొందరి జేబులోకి అక్రమంగా వెళుతుందని దీన్ని అడ్డుకోకుండా మండలంలోని సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోందని స్థానికులు బహిరంగంగా హెచ్చరిస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల అండదండలు లేకుండా అంత పెద్ద పెద్ద మహా వృక్షాలను నరికి అనుమతులు లేని బట్టీలకు తరలించడం సాధ్యపడదని ఫారెస్ట్ అధికారుల కనుసన్నల్లోనే విపరీతంగా అడవి నరుకుతున్నారని ఫారెస్ట్ ఉన్నతాధికారులైన అశ్వాపురం మండలంలోని, తుమ్మలచెరువు భీమునిగుండం కొత్తూరు ,రామవరం ,భీమవరం, సీతారాంపురం, బిజీ కొత్తూరు ,ప్రాంతంలో గల

అక్రమ ఇటుక బట్టీలపై అడవి విధ్వంసం పై దృష్టి పెట్టి అడవి రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఇటుక బట్టీల వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అక్రమ ఇటుక బట్టిలను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సహజ వనరులను కొల్లగొడుతూ ప్రకృతి సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న ప్రజల ఆరోగ్యానికి చేటు చేస్తున్న, అశ్వాపురం మండలంలోని అనుమతులు లేని అనేక ఇటుక బట్టీలపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించి అనుమతులు లేని ఇటుక బట్టీలను మూసి వేయించి ఇటుక వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పర్యావరణాన్ని కాపాడాలని పలువురు మేధావులు ,స్థానిక ప్రజలు, బాధ్యత గల పౌరులు కోరుతున్నారు.

# చలో గాంధీ భవన్ పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి, మార్చి 11 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం నూతన అధ్యక్షునిగా గురువారం గాంధీ భవన్లో ప్రమాణ స్వీకారం చేయనున్న మానకొండూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ “చలో గాంధీ భవన్” పోస్టర్ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ మాట్లాడుతూ జిల్లాలోని దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాది మంది పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నందిపాక భాస్కర్, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పుట్ట తిరుపతి, కాజీపేట మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు రామ్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ వీరాభిమాని కి సరుకులు అందజేత

**జనసముద్రంన్యూస్,మాచర్ల, మార్చి 11;**
పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని సుద్ధగుంతల 7వ వార్డు కి చెందిన సినీ నటుడు నందమూరి బాలకృష్ణ వీరాభిమాని,
టిడిపి కార్యకర్త అయిన కత్తుల వెంకట నారాయణ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని,
15,000 రూ.లు నగదు మరియు నిత్యావసర సరుకులు, బియ్యం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కాకుమాను సైదా (సత్తెనపల్లి), వై.వెంకట్రామయ్య, బండ్ల బ్రహ్మం, వెల్లనంటినరసింహారావుపాల్గొనిసరుకులు అందజేశారు.





# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

## ఎర్రంపేటలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేస్తున్న శ్రీనివాస్.




**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,మార్చి 11,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఎర్రంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలని భవాని డిటెక్టివ్ సెక్యూరిటీ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ కాకి శ్రీనివాస్ బుధవారం పేర్కొన్నారు. ఎర్రంపేట హైస్కూల్లో త్వరలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 140 మంది పదవతరగతి విద్యార్థులకు ఆయన సౌజన్యంతో ఏర్పాటు చేసిన పరీక్షా సామాగ్రి అయినటువంటి ప్యాడ్లు , పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సు, ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన వారికి 25,000 వేల రూపాయల నగదు బహుమానం అందజేస్తామన్నారు. నిరుద్యోగులైన యువత తమను సంప్రదిస్తే సంస్థ ద్వారా ఉద్యోగ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆంధ్ర తెలంగాణలో రాష్ట్రాలలో ఆర్థిక ఇబ్బందులు వల్ల చదువు మధ్యలో మానేసిన వారికి ఈసంస్థ అండగా ఉండిజీవన ఉపాధి కల్పిస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# పోలియో అవగాహనపై సైకిల్ ర్యాలీ

**- కొయ్యలగూడెంలో సైకిల్ యాత్ర చేపట్టిన రోటరీ ప్రతినిధులను సత్కరిస్తున్న దృశ్యం.**
**- పోలియో అవగాహనపై సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులతో క్లబ్ సభ్యులు.**




**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,మార్చి 11,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో పోలియో రహిత ప్రపంచంగా మార్చడానికి రోటరీ క్లబ్ కృషి చేస్తుంది అని క్లబ్ గవర్నర్ డాక్టర్ కే కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం రోటరీ ఫంక్షన్ హాల్లో క్లబ్ అధ్యక్షుడు మాజేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలియో పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ తనతో సహా రోటరీ ప్రతినిధులైనటువంటి పి మల్లికార్జున రావు, పిబి రెడ్డి లతో కలిసి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 8వ తేదీ ఇచ్చాపురంలో ప్రారంభమైన యాత్ర విజయవాడ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి సంవత్సరం పోలియో రహిత సమాజం కోసం ప్రపంచవ్యాప్తంగా క్లబ్బు 150 మిలియన్ల డాలర్లు ఖర్చు పెడుతోందని కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ క్లబ్ 3020 రీజియన్ పరిధిలో 80 క్లబ్బులు ప్రజలకు సేవను అందిస్తున్నాయి అన్నారు. కొయ్యలగూడెం నుండి నిర్వహించిన సైకిల్ యాత్రలో క్యాంపు చైర్మన్ చోడిపిండి సుబ్రహ్మణ్యం, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఐలూరి విశ్వనాధ శర్మ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్ర నిర్వహిస్తున్న క్లబ్ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. మజ్జి సూరిబాబు, చిరఊరి సాయి, యాతం సత్యనారాయణ, దారం సత్తిరాజు, జి మోహన్రావు, మద్దు గోపి బోనగిరి పాపారావు, మేధా మధు, బొమ్మ దుర్గ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామికి కలశోత్సవం

## గవరవరంలో కలశోత్సవం పాల్గొన్న భక్తులు.



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 11,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, గవరవరం (వెంకయ్య పాలెం) లో కొలువుదీరిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి మూడవ వార్షికోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిస్తాయి. 9వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభం కాగా చివరి రోజున అర్చకులు వాడపల్లి వెంకటరమణచార్యులుచే విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచన ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేశారు. అనంతరం మహిళా భక్తులు 54 కలశాలతో గ్రామంలో ఊరేగుతూ కలసోత్సవం నిర్వహించారు. కలశాలలోని నీటిని స్వామి వారికి అభిషేకించి మధ్యాహ్నం నుంచి అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నుంచి చిన్నారులు మరియు యువతలచే జానపద, కూచిపూడి, సాంస్కృతిక, భరతనాట్య, కోలాట నృత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు.

# గుమ్మటం శివాలయం అభివృద్ధికి దాతలు వితరణ.



**కుందుర్పి, మార్చి 11 జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన శివాలయంకు పలువురు దాతలు ఆర్థిక ,వస్తు సామాగ్రి వితరణ చేసి తమ ఉదాహర స్వభావాన్ని చాటుకున్నారు. మంగళవారం ఆలయానికి పెయింటింగ్ పనుల కోసం వస్తు సామాగ్రిని డాక్టర్ ,టి ,రవి రూ,10,000నుంచి 15,000లు దాకా ఆర్థిక వితరణ చేశారు. కరెంట్ సామాగ్రి కోసం రూ, 10,000 లును విలువచేసే పరికరాలను పి, పరమేష్ వితరణ చేశారు. భీమప్ప సప్లయర్స్ ఉచితంగా సప్లై సౌకర్యం ఆలయానికి కల్పించారని తెలిపారు. 25మంది భక్తాదులు 106 సిమెంట్ బస్తాలను , ఇసుక బస్తాలు, రూ,5000లు నుంచి రూ,15,000లు దాకా ఆలయానికి పలువురు దాతలు వితరణ చేశారు. ఇలా ఎంతోమంది శిధిలావ్యస్థకు చేరిన ఆలయంను తిరిగి సుందరంగా పునరుద్ధరణ కోసం ఆర్థిక పరంగా సిమెంట్, ఇనుప కడ్డీ ,ఇతర వస్తు సామాగ్రికి వితరణ చేసినందుకు దాతలకు పేరు పేరున ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటిదాకా ఆలయ అభివృద్ధి కోసం భక్తాదులు రూ, రెండు లక్షలు,ను కలశం కోసం రూ,ఒక లక్ష మొత్తం రూ, మూడు లక్షలు వితరణ చేయగా వారికి కమిటీ సభ్యులు రూ,3,20, 000లు పైచిలుకగా ఖర్చు చేసినట్టు సభ్యులు విలేకరులకు తెలియజేశారు.

# ఒంటిమిట్ట కోదండరామయ్య బ్రహ్మోత్సవాలుడ కాంట్రాక్టర్లకు వరమా?

## తొందరపాటు పనుల్లో నాణ్యతకు పాతర భక్తుల్లో అసంతృప్తి






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 11:**
కడపజిల్లాలోనిఒంటిమిట్టశ్రీ కోదండరామాలయంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి, ఆధ్యాత్మిక వైభవంతో జరగాల్సిన వేడుకలు. అయితే ఈ బ్రహ్మోత్సవాలు కొందరు కాంట్రాక్టర్లకు మాత్రం డబ్బు సంపాదించే అవకాశంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉత్సవాలు సమీపిస్తున్న సమయంలో అధికారులు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఒత్తిడి తేవడం, ఇదే అవకాశంగా భావించిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పట్టించుకోకుండా పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
బ్రహ్మోత్సవాలు దగ్గరపడగానే దేవస్థానం పరిసర ప్రాంతాల్లో మరమ్మతులు, పెయింటింగ్, రోడ్ల పనులు, వేదికల ఏర్పాట్లు వంటి పనులకు తొందరపాటు ప్రారంభం అవుతున్నాయి. సుమారు 23 లక్షల రూపాయలతో పెయింటింగ్ పనులు 19 లక్షలతో క్లీనింగ్ లెవెలింగ్ పనులు 16 లక్షలతో ఫ్లోరింగ్ రిపేర్ పనులు చేపడుతున్నారు. అయితే ఈ పనుల్లో సరైన ప్రమాణాలు పాటించకుండా అనుభవం లేని కూలీలతో పనులు చేయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పనుల నాణ్యతపై ప్రశ్నిస్తే “తక్కువ రేటుకు టెండర్ వేసుకున్నాండ ఇందులో మాకు లాభం ఉండదు” కాంట్రాక్ట్ పనుల్లో నాణ్యత లేకుండా చేపట్టిన పత్రికల్లో వార్తలు వచ్చిన టిటిడి అధికారులు బిల్లులు నిలుపుదల చేయరని అనే సమాధానం కాంట్రాక్టర్ల నుంచి వస్తోందని ప్రజలు అంటున్నారు.
ప్రత్యేకంగా కోదండరామాలయం కళ్యాణ వేదిక పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మెయింటెనెన్స్ పనులు, పెయింటింగ్ పనుల్లో నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
ఈ విషయాన్ని పత్రికా విలేకరులు ప్రశ్నించినప్పుడు కొందరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా స్పందిస్తూ “మేమే చేయడం గొప్పడ ఈ పనులు మరెవ్వరూ చేయలేరు” అంటూ సమాధానం ఇచ్చినట్టు సమాచారం. అధికారులు స్పందించరని, తమకు ఎలాంటి భయం లేదని వారు చెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీటీడీలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఒక అధికారి కొందరు కాంట్రాక్టర్లకు అండగా ఉన్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారి, కాంట్రాక్టర్ల మధ్య మధ్యవర్తులు వ్యవహరిస్తూ పనులు ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా జరగడానికి కారణమవుతున్నారని స్థానికులు అంటున్నారు. దీంతో దేవస్థానం నిధులు వృథా అవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఇటీవల సీఎం గెస్ట్ హౌస్ సమీపంలో గతంలో వేసిన బ్రిక్స్ రోడ్డు గుంతలమయంగా మారడంతో మరమ్మతుల పనులు చేపట్టారు. ఒక కాంట్రాక్టరుకు ఈ పనులు అప్పగించగా, త్వరగా పూర్తి చేయాలన్న అధికారుల ఆదేశాలతో రాత్రికి రాత్రే పనులు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే రోడ్డు నిర్మాణంలో పాత ఇసుక, పాత బ్రిక్స్నే మళ్లీ ఉపయోగించి, బుల్డోజర్ తో సరిగా చదును చేయకుండానే పనులు పూర్తిచేయడంతో కొత్తగా వేసిన రోడ్డుకు పాత రోడ్డుకు ఎటువంటి తేడా లేకుండా గుంతలతోనే ఉండిపోయిందని స్థానికులు అంటున్నారు.
ఈ పరిస్థితిని అధికారులు గమనించినప్పటికీ చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరు భక్తులను, ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. టీటీడీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కలిసి దేవస్థానం పనుల్లో నాణ్యతకు భంగం కలిగిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
“దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి” అన్నట్టు కొందరు కాంట్రాక్టర్లు బ్రహ్మోత్సవాలను అవకాశంగా తీసుకుని ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కనీస నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పనులు నిర్వహించాలని భక్తులు, ప్రజలు టీటీడీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# మార్చి 24న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## మార్చి 25న పసుపు దంచే కార్యక్రమం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 11:**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 24వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.
ఈ సందర్భంగా మార్చి 24న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది.
ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

**మార్చి 25న పసుపు దంచే కార్యక్రమం :**
ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మార్చి 25న ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. మార్చి 27న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 01వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో ఈ పసుపును వినియోగించనున్నారు.

# పల్నాడు ప్రగతే చంద్రబాబు ధ్యేయం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 11**
పల్నాడు ప్రగతి చంద్రబాబు ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం పొద్దుపోయే వరకు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పల్నాడు జిల్లా రివ్యూ మీటింగ్ కు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరగాలని సీఎం సూచించారని చెప్పారు. ప్రజా సంక్షేమం.., ప్రాంతాల అభివృద్ధిని సమతాటిపై నడిపించాలని కోరారన్నారు. సాగు, తాగు, మౌలిక వసతులు అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రణాళికలు సిద్ధం చేసి పంపితే వెంటనే నిధులు మంజూరు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. గడిచిన 20 నెలల పాలనపై పూర్తిస్థాయిలో ఆయన సంతృప్తి వ్యక్తంచేసినట్టుగాఎమ్మెల్యేజూలకంటి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఇన్చార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, ఎస్పీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కాకుమాను శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన కుక్కమూడి ప్రసాద్




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 11;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా ఇటీవలబాధ్యతలుచేపట్టిన కాకుమాను శ్రీనివాసరావు ను బుధవారం గుంటూరు నగరంలోని చుట్టగుంట లో గల మార్కెటింగ్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ నందు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసిఆయనుఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా కాకుమాను శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టటంసంతోషంగా ఉందని విభజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన మార్కెటింగ్ శాఖ ప్రథమ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారన్నారు. గతంలో ఆయన ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు వన్నెతెచ్చారని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఆయనను సన్మానించిన వారిలో బాండెడ్ లేబర్ పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకులు చింతపల్లి లాజర్ బాబు, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్కమిటీమెంబర్ దేగల నాగేశ్వరరావు,షేక్ నాగుల, షేక్ జహీరాబీ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి సమీపంలో ఆటోలు ఢీ ఐదుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 11**
పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రం సమీపంలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీలతో వెళ్తున్న రెండు ఆటోలు ఎదురెదురుగాఢీకొనడంతో ఐదుగురు గాయపడ్డారు. వివరాల ప్రకారంఢ దుర్గి నుంచి పోలేపల్లి గ్రామానికి కూలీలతో వెళ్తున్న ఒక ఆటో, పోలేపల్లి నుంచి జంగమేశ్వరంపాడు గ్రామానికి కూలీలను తీసుకుని వెళ్తున్న మరో ఆటో దుర్గి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి.
ఈ ప్రమాదంలో ఆటోల్లో ఉన్న పలువురు కూలీలు గాయపడ్డారు.
గాయపడిన వారిని స్థానికులు వెంటనే మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

## పీ హెచ్ సీలో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నీరుకొండ





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 11/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 14 నుండి 15 ఏళ్ల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజానగరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఒక్క డోసుతో జీవితాంతం క్యాన్సర్ నుండి రక్షణపొందవచ్చని పేర్కొన్నారు. అర్హులైన బాలికలందరూ నిర్భయంగా టీకా వేయించుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఏవీకే చైతన్య మాట్లాడుతూ రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాక్సినేషన్ కార్యక్రమాలు సుమారు 28 మందికి అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం సీతానగరం గ్రామ దేవత మావుళ్ళమ్మ అమ్మవారి జాతర సందర్భంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. శైలజారాణి, నాయకులు రాపాక వెంకటలక్ష్మి, మద్దాల అర్చన, మద్దాల కొండలరావు,నీరుకొండఅచ్చిబాబు,మట్ట వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## రంపఎర్రం పాలెం పాఠశాలకు ఫర్నిచర్ పరీక్షకి కి ట్లు బహుకరణ





**గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి11.**

గోకవరం మండలం రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే పార్టీ హెచ్ఎం కలుం అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు 12 వేల రూపాయలు విలువచేసే బీరువాను సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ఎస్ఎంసి చైర్మన్ గంటా శ్రీను, స్కూల్ మెట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు,చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది.బహుకరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు అయిన పలివెల దేవి మనీషా, ఎలమంచిలి సాయి దుర్గ, పెనుగొండ స్మైలి లు 8000 రూపాయలతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయటానికి పరీక్ష కిట్లు 85 మంది ంంఒ విద్యార్థులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పెదిరెడ్ల రాజు మాట్లాడుతూ SSC పరీక్షలులో మంచి ఉత్తీర్ణత సాధించాలని, మంచి విలువలుతో ముందుకు వెళ్లాలని తెలియజేసారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు K. లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, కిరణ్ బాబు,భాస్కరరావు,సుబ్బారావు, రాంబాబు,ప్రకాశరావు దొర, బాల సుబ్రహ్మణ్యం, బాలు దొర, ఆదిరెడ్డి, రామకృష్ణ, పెనుగొండ కుమారి, లక్ష్మీకాంతం,బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి 2 టన్నులు కూరగాయలు అందజేత

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 11 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కి బుధవారం రాజమండ్రి వాస్తవ్యులు మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాళం రోశయ్య రెండు టన్నుల కూరగాయలను వాహనం ద్వారా తీసుకుని వచ్చి అన్నదానానికి అందజేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ కోటగిరి కిషోరు దాతలను అభినందించారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ. 1.95 కోట్లు



హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 11**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను బుధవారం తెరిచి లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.1,95,82,968/- బంగారం 0.327 గ్రాములు, వెండి 2.714 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.500 (8 నోట్లు) రూ 1000 (1 నోటు) రూ.2000 (2 నోట్లు) చెల్లని రూ. 9000/- నోట్లతో పాటు 17 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి .భద్రాజి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

**తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 11/జనసముద్రం న్యూస్ :**

మండలంలోని రఘుదేవపురం గ్రామానికి చెందిన మత్యాల కుమార్ వెంకట్ (14) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 3వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో చిలకయ్య అగ్రహారం వద్ద గుర్తు తెలియని స్ప్లెండర్ బైక్, కుమార్ వెంకట్ ప్రయాణిస్తున్న బైక్‌ను అతివేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలైన వెంకట్‌ను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారం రోజులుగా మృత్యువుతో పోరాడిన బాలుడు, పరిస్థితి విషమించడంతో మార్చి 10వ తేదీ మధ్యాహ్నం మరణించాడు. బాధిత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి రామ్ కుమార్ తెలిపారు.

## సాగర్ మాత, అడిగొప్పల జాతర కి మాచర్ల డిపో కి వచ్చిన ఆదాయం

MACHERLA DEPOT SAGARMATHA SPECIAL OPERATION PERFORMANCE OF 2025 Vs 2026

| | | KMS | EARNS | EPK | OR | EPB | BUSES | VU |
|---|---|---|---|---|---|---|---|---|
| YEAR | 2026 | 7044 | 625046 | 88.73 | 170 | 19533 | 32 | 220 |
| YEAR | 2025 | 8642 | 444580 | 51.44 | 92 | 9879 | 45 | 192 |
| VARIANCE | | 1598 | -180466 | -37.29 | -78 | -9654 | 13 | -28 |

MACHERLA DEPOT ADIGOPPULA PERFOMANCE2025 VS 2026

| YEAR | OPTD BUSES | OPTD KMS | EARNINGS | E.P.K | OR | E.P.B | VU |
|---|---|---|---|---|---|---|---|
| 2026 | 7 | 2054 | 182174 | 88.69 | 170 | 26025 | 293 |
| 2025 | 7 | 2188 | 107765 | 49.25 | 96 | 15395 | 313 |
| VAR | 0 | -134 | 74409 | 39.4396 | 74 | 10630 | -19 |

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 11;**

అడిగోప్పల నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల, సాగరమాత తిరునాళ్ల సందర్భంగా మాచర్ల ఆర్టీసీ డిపోకు వచ్చిన వివరాలను డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి వీరాస్వామి పట్టిక రూపంలో వివరించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేయాలని బైక్ ర్యాలీ

**జనసముద్రం ప్రతినిధి గన్నవరం**

భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డు ను పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేయాలని కోరుతూ గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.

బాపులపాడు మండలంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద ప్రారంభం అయిన ఈ ర్యాలీ పలు గ్రామాల్లో పర్యటించింది. ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు, పొట్టిపాడు, ఆత్కూరు, ఆవుటపల్లి గ్రామాల గుండా వెళ్లి తరిగొప్పల మీదుగా మానికొండ వద్ద ముగిసింది.

ఈ సందర్భంగా కార్మికులు పెద్దఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ఈ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే, 2019 నుండి పెండింగ్ లో ఉన్న (మంజూరైన) క్లెయిమ్ లకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.





ఈ ర్యాలీ ద్వారా ప్రతి గ్రామంలోని కార్మికులకు తమ సమస్య లను వివరించామని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తరపున ఈ ధర్నాకు భవన నిర్మాణ కార్మికులందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణాజిల్లా క్లస్టర్ కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, బాపులపాడు మండల కమిటీ సభ్యులు రాజులపాటి కొండలరావు, హనుమాన్ జంక్షన్ టౌన్ కమిటీ అధ్యక్షుడు వడ్డీ గిరిధర్, సీతారామయ్య, బేతాళ ప్రసాద్, సలారి నరసయ్య, ఉంగుటూరు మండల కార్యదర్శి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు తదితరులు కార్మికులకు మద్దతు తెలియజేశారు.

## రేషన్ బియ్యం దోపిడీ దారులంతా దేవినేని అవినాష్ అనుచరులే

**- జగన్ పేటిఎం బ్యాచ్ అధ్యక్షుడు దేవినేని అవినాష్ కన్ఫ్యూజన్‌కు కేరాఫ్ అడ్రస్**
**- మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేదనే తికమకలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు**
**- రేషన్ బియ్యంను దోచుకుంటున్న అయితా కిషోర్ సహా అందరూ దేవినేని అవినాష్ అనుచరులే**
**- కార్పొరేటర్‌గా కూడా గెలవలేని దేవినేని అవినాష్‌కు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)ను విమర్శించే స్థాయి లేదు**
**- విజయవాడ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ కేశినేని చిన్నిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు**





**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

రేషన్ బియ్యం దోపిడీదారులంతా వైఎస్ఆర్సిపి నాయకుడు దేవినేని అవినాష్ అనుచరులేనని టిడిపి ఎస్సీ, బీసీ, మైనార్టీ విభాగాల నాయకులు అన్నారు. జగన్ పేటిఎం బ్యాచ్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కన్ఫ్యూజన్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారాడని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో మట్టి, పేకాటల ద్వారా అక్రమార్జనకు అలవాటు పడిన దేవినేని అవినాష్‌కు ఎంపీ అంటే కూడా అర్థం తెలియడం లేదన్నారు. ఎంపీ అంటే ప్రజల చేత ఎన్నుకోబడే పార్లమెంటు సభ్యులు అని , మూడు సార్లు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన అవినాష్‌కు ఎంపీ అంటే ఏంటో కూడా తెలియక పోవడంలో ఆశ్చర్యం లేదన్నారు.

గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంటు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి మైనార్టీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, టీఎనఎసఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ మాట్లాడారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)ను ఉద్దేశించి దేవినేని అవినాష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ముందుగా ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ కె కరీముల్లా మాట్లాడుతూ...

కనీసం కార్పొరేటర్ గా కూడా గెలవని వైసీపీ నాయకుడు అవినాష్ కు ఎంపీ స్థాయి అంటే తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదన్నారు. ఎంపీ అంటే మట్టి, పేకాట అనుకుంటున్నాడనీ, బియ్యం మాఫియా, మట్టి మాఫియా వైసిపి హయాంలో చేసి అదే అలవాటుగా అవినాష్ మాట్లాడుతున్నాడన్నారు. దేవినేని అవినాష్ అనుచరుడు అయితా కృష్ణ కిషోర్ బియ్యం మాఫియా చేస్తాడని విజయవాడ మొత్తం తెలుసు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా అయితా కిషోర్ ప్రస్తుతం వైసీపీ నాయకుడు అవినాష్ తో పాటే ఉంటున్నాడన్నారు. దేవినేని అవినాష్‌తో కలసి అయితా కిషోర్ కలిసి ఉన్న ఫొటోలను మీడియాకు చూపించారు. దౌర్జన్యాలు దోపిడీకి మారుపేరు దేవినేని అవినాష్ కుటుంబం అన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అవినాష్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడనీ, విజయవాడ నగర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎంపీ కేశినేని చిన్నిపై ఆరోపణలు చేస్తున్నాడన్నారు. వైసిపి జగన్ దగ్గర మెప్పు పొందాలంటే ప్రజాసేవ చేయాలని అవినాష్ ఇప్పటికైనా తెలుసుకోవాలని, ఇతరుల మీద ఆరోపణలు చేస్తే ప్రజల్లో మెప్పు పొందటం సాధ్యపడదన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో నిరంతర ప్రజా సేవ చేస్తున్న నాయకుడు ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. 2029 ఎన్నికల్లో సైతం ప్రజాభిమానం ఉన్న ఎంపీ చిన్నిని ఢీకొట్టటం అవినాష్ వల్ల కాదని గ్రహించాలన్నారు. ప్రజా నాయకుడుగా ఉన్న ఎంపీ కేశినేని చిన్నిపై ఆరోపణలు చేస్తే అవినాష్ కే కాకుండా, వైసీపీకి కూడా రానున్న కాలంలో నష్టం తప్పదన్నారు.

టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ....విజయవాడ నగర అభివృద్ధికి వైసిపి అడ్డంకిగా మారిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని జగన్ పేటిఎం బ్యాచ్ జిల్లా అధ్యక్షుడుగా దేవినేని అవినాష్, ఆ పార్టీ చెంచాలు విజయవాడ నగర అభివృద్ధి గురించి మాట్లాడతారా? అంటూ ప్రశ్నించారు. విజయవాడ నగరఅభివృద్ధిపైచర్చించే దమ్ము వైసిపి నాయకులకు ఉందా? అన్నారు. విజయవాడ నగరంలో దేవినేని అవినాష్ కుటుంబ దోపిడీలు , కబ్జాలు, దౌర్జన్యాలు అందరికీ తెలుసనని,

ఏలూరు రోడ్డులో దౌర్జన్యంగా అవినాష్ కుటుంబం లాక్కున్న ఇతరుల ఆస్తులు అనేకం ఉన్నాయన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, బెస్ట్ ప్రైస్, తన ఇంటి వెనక ఉన్న స్కూల్ ను కూడా కబ్జా చేసిన ఘనులు అవినాష్ కుటుంబ సభ్యులు అన్నారు. చిన్ననాటి నుంచి కష్టపడి, అనేక వ్యాపారాలు చేసి డబ్బు సంపాదించుకున్న నాయకుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తన సొంత గడ్డ విజయవాడలో ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చి ఎంపీగా 2.80 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకులు కేశినేని చిన్ని అని, తనను ఘన మెజార్టీతో గెలిపించిన ప్రజలకు నిస్వార్ధ సేవ సేవ చేస్తున్న నాయకుడు ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. ఎన్ఐఆర్ డి ద్వారా తన సొంత నిధులు ఖర్చుచేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు మహిళా అభ్యున్నతికి, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసివేస్తే తన సొంత డబ్బులతో మొబైల్ అన్నా క్యాంటీన్లను నిర్వహించి పేదల ఆకలి తెచ్చిన నాయకుడు ఎంపీ కేశినేని చిన్ని అని అన్నారు. విజయవాడలో దసరా ఉత్సవాలలో విజయవాడ ఉత్సవ్ ను ప్రజా ప్రతినిధులను కలుపుకుని విజయవంతంగా నిర్వహించి ప్రపంచ వ్యాప్త గుర్తింపు వచ్చేలా చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కనీసం కార్పొరేటర్ గా కూడా గెలవని దేవినేని అవినాష్ కు ప్రజా నాయకుడు ఎంపీ కేశినేని చిన్ని గురించి ఏం తెలుసు? అని ప్రశ్నించారు. కన్ఫ్యూజన్ కింగ్ గా జగన్ చేత కూడా అనిపించుకున్న నాయకుడు అవినాష్ అని, దేవినేని అవినాష్ అంటే (డీఎ) డిపార్చర్, ఎరైవల్ అని జగన్ కూడా అనుకుంటున్నాడన్నారు. జగన్ విజయవాడ వచ్చినప్పుడు రిసీవ్ చేసుకోవటం, తిరిగి పంపడానికే అవినాష్ పనికి వస్తాడు తప్ప ప్రజాభిమానంను పొందలేడన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల పేర్లు అవినాష్ తడబడకుండా చెప్పలేడన్నారు. ప్రజల చేత బారీ మెజార్టీతో ఎన్నుకోబడిన సింహం, విజయవాడ అభివృద్ధి అంటే కేశినేని చిన్ని అని అన్నారు.

కేవలం తాను గ్రామ సింహం.

మాత్రమేఅనిఅవినాష్‌గుర్తుంచుకోవాలన్నారు.

టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ...విజయవాడలో శరీరపరంగా ఎదిగిన చంటోడు దేవినేని అవినాష్ అన్నారు. మూడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి కనీసం గెలవక పోయేటప్పటికి కన్ఫ్యూజన్లో ఉన్నాడని, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న నక్క.. విజయవాడలో ఉన్న నువ్వు విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడటమా.. అవినాష్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కేశినేని చిన్ని అని, మహిళలు అన్నా అని సంబోధించే నాయకులు ఎంపీ కేశినేని చిన్ని అని తెలిపారు. వైసిపి ప్రభుత్వ పాలనలో తాను ఉంటున్న గుణదల ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోయాడన్నారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో గుణదల రైల్వే స్టేషన్ సాటిలైట్ స్టేషన్‌గా మారిందన్నారు.


విజయవాడ నగరంను గ్రేటర్ విజయవాడ గా చేసేందుకు ఎంపీ కేశినేని చిన్ని విశేష కృషి చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంతోపాటుగా విజయవాడలో కూడా అభివృద్ధి చేస్తున్నారన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని కాలి గోటికి కూడా మీ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి సరిపోడని అన్నారు. దోచుకుని, దాచుకుని తినే దేవినేని అవినాష్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎంపీ కేశినేని చిన్ని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వైసీపీ నాయకుల నాలుకలు కోస్తాం అంటూ హెచ్చరించారు.

ప్రతిపక్షాలుగా విజయవాడ నగర అభివృద్ధి కి కలిసి రావాలని, అంతేకానీ దేవినేని అవినాష్ లాగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. ముందు కార్పొరేటర్ గా అయినా... మా మైనార్టీ నాయకుడు కరీముల్లా పై గెలిచి ఆ తర్వాత తడబడకుండా విజయవాడ నగర అభివృద్ధి గురించి మాట్లాడాలని అవినాష్ కు హితవు పలికారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు వి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో సందడి చేసిన సినీ నటుడు జగపతిబాబు

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రముఖ సినీ నటుడు జగపతిబాబు మంగళవారం కృష్ణా జిల్లా గన్నవరంలో సందడి చేశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకున్న ఆయనకు స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి దొప్పలపూడి ప్రవీణ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగపతిబాబుకు ప్రవీణ్ దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అక్కడి నుండి నేరుగా ప్రవీణ్ నివాసానికి జగపతిబాబు చేరుకున్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులతో కలిసి సినీ హీరో జగపతిబాబు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమారుడితో , కుటుంబ సభ్యులతో జగపతిబాబు కాసేపు ముచ్చటించారు. జగపతిబాబు వచ్చారనే సమాచారం తెలియడంతో గన్నవరం , పరిసర ప్రాంతాల నుండి అభిమానులు పెద్ద ఎత్తున ప్రవీణ్ నివాసానికి చేరుకున్నారు. అభిమానుల తాకిడి పెరగడంతో అక్కడ సందడి నెలకొంది. తన కోసం వచ్చిన అభిమానులను జగపతిబాబు పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి



ఫోటోలు దిగారు. సుమారు రెండు గంటల పాటు గన్నవరంలో గడిపిన అనంతరం జగపతిబాబు తిరిగి ప్రయాణమయ్యారు.

# రీయింబర్స్మెంట్ డబ్బులు వెంటనే మంజూరు చేయించి ఇవ్వాలి : కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్న పులిమల రూబెన్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, మార్చి 11;

ఉద్యోగులు పెన్షన్ తీసుకొంటున్నారంటే వారి వయసు 60 సం.ల పై మాటే. వృద్దాప్యంలో ఆర్థికంగా ఎంతో కొంత ఆసరా దొరికినప్పటికి అనారోగ్య సమస్యలు చాలానే ఎదుర్కోవలిసిన పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి.

వారికి సంక్రమించే వ్యాధులు అనుకున్నంత త్వరలో నయం కావు. రోగనిరోధక శక్తి క్షీణించి జబ్బునుండి కోలుకినే స్థితిలో ఉండరు.పక్షవాతం, తలరక్త నాళాలలో బ్లడ్ క్లాట్స్, కిడ్నీ సమస్యలు, లాంటివి దీర్ఘాకాలికంగా ఇబ్బంది పెడుతూనే ఉంటాయి.వారికి వైద్యం చేయించుకోవడానికి ఇహెచ్ఎస్ అనే ఒక హెల్త్ కార్డు ఇస్తారు. కానీ అవసరానికి పని చెయ్యదు. అనుకోకుండా పెద్ద అనారోగ్యం స్థితి లో ఆసుప్సత్రికి వెళితే అసుపత్రి వాళ్ళు, ఇహెచ్ఎస్ కార్డు పనిచేయదని దాదాపు ఎక్కువ ఆసుపత్రుల వాళ్ళ వైద్యం నిరాకరిస్తారు. బిల్లులు ఇస్తాం రీయింబర్స్మెంట్ పెట్టుకోండి అని చెప్పి డబ్బులు డిమాండ్ చేశారు. ఆ వృద్ధ రోగిని పలు చోట్లకు తిప్పలేక చేసేదేమి లేక సరేనని డబ్బు



చెల్లించి వైద్యం చేయించుకొని సంబంధిత వైద్యం తాలుకు బిల్లులు ప్రభుత్వానికి సమర్పిస్తే, అక్కడ కూడా ఎవరు పట్టించుకునే పరిస్థితులు ఉండవు.

వినుకొండలో 89 సం.ల వృద్దురాలు తీవ్ర అనారోగ్యానికి గురై ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్తే ఆవిడకి వైద్యం అందింస్తున్న సమయంలోనే చనిపోయింది. వారి వారసులు ఆవిడ కి అయిన ఖర్చులు తాలూకు బిల్లులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయంలో సమర్పించుకొని అడపాదడపా 2 ఏండ్లు గడిచినా కూడా వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లెస్తున్న డబ్బునే జీతాలుగా పొందుతూ, తద్వారా తమ కుటుంబాన్ని పోషించుకుంటూ బాధ్యతగా పనులను చెయ్యకుండా ఎందుకింత నిర్లక్ష్యం. ఇటువంటి బాధితులు జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది ఉండొచ్చు. అటువంటి వారందరిని గుర్తించి వెంటనే అందరికి రియింబర్స్మెంట్ డబ్బులు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నానని అన్నారు. అంతే కాకుండా 2026 జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారులకు ఏఆర్ అరియర్స్ అని కొంత డబ్బు చెల్లించడం జరిగింది. జీవించి ఉన్నవారికి మాత్రమే ఇచ్చారు గాని, చనిపోయిన వారి తాలుకు డబ్బులు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వ వలసి ఉండగా ఇవ్వలేదు. కాబట్టి రీయింబర్స్మెంట్ డబ్బులు వెంటనే మంజూరు చేయించి ఇవ్వాలని, అరియర్స్ డబ్బులు కూడ కుటుంబసభ్యులకు అందజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# హెచ్ పివి టీకాపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

- గర్భాశయ క్యాన్సర్ నివారణను ఈ వ్యాక్సిన్ నివారిస్తుంది
- 14 సంవత్సరాల నిండిన బాలికలకు హెచ్ పి వి టీకా వేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చి 11.

మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ముందుగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇందులో భాగంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ వేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో విలువైనదని, ఇదే వ్యాక్సిన్ ప్రైవేట్ ఆసుపత్రిలో సుమారు పదివేలకు పైగా ఖర్చు అవుతుందని ఈవ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ 80% కంటే పైగా కచ్చితమైన ఫలితాలనుఇస్తున్నట్టు శాస్త్రీయంగానిరూపితమైందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ ల తో పాటు జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము జగ్గంపేట నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు కన్నబాబు , మంగరౌతు రామకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్నదొర, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చెన్నదొర, తిరుమలాయ పాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి,మండిగ గంగాధర్, గళ్ళ రాము,ఆసుపత్రి అభివృద్ధికమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్ కుమార్ , ఎస్ బాబు, కోన శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దాలుగా సేవా తత్పరుల నిలయం గుడివాడ: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ధార్మిక సంస్థల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- విద్యార్థులకు,గర్భిణీ స్త్రీలకు రూ.3 లక్షల సహాయ నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము
- గర్భిణీ సోదరీమణులకు ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే....
- మహనీయుల స్ఫూర్తితో పదిమందికి మంచి చేయడంలో ముందుకు సాగుతాం:ఎమ్మెల్యే
- మంచి ప్రభుత్వం ఉంటే... ప్రజలకు మంచి జరుగుతుంది
- ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే... ముగ్గురు ముద్దు అనే కొత్త పాలసీపై దృష్టి పెట్టాలి:ఎమ్మెల్యే రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మార్చి.11.

శతాబ్దాలుగా ప్రాముఖ్యత గాంచిన గుడులకే కాకుండా, సేవా తత్పురులకు నిలయం గుడివాడ అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మహనీయుల స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.

గుడివాడ పట్టణంలోని దేవాదాయ శాఖ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ సెంటర్ లోని శ్రీ ఘంటసాల నాగభూషణం అన్నదాన సత్రం ఆధ్వర్యంలో 50 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున.... లక్ష రూపాయల స్కాలర్షిప్ నగదును ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు.

అనంతరం మెయిన్ రోడ్డులోని శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పటల్ ఆధ్వర్యంలో 200 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం నిమిత్తం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున... రెండు లక్షల సహాయ నగదును ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు.

కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... గుడివాడలో దాతలకు కొదవలేదని, శతాబ్దాల నుండి ఎందరో సేవా తత్పరులు ప్రజలకు మంచి చేసే అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. నాడు వారు నెలకొల్పిన దారితీత సంస్థల ద్వారా ఏళ్లు గడుస్తున్నా ప్రజలకు సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అంటే వారి ఈ ముందు చూపుకు నిదర్శనం అన్నారు.మంచి ఆలోచనలతో వారు చేసిన సేవలు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం అన్నారు.నేడు స్కాలర్షిప్లు అందుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, మంచి పౌరులుగా ఎదగాలన్నారు.

భగవంతుని ఆశీస్సులతో గర్భిణీ సోదరీమణులు పండంటి బిడ్డలకు జన్మనివ్వాలని ఆకాంక్షిస్తూ, వారందరికీఎమ్మెల్యే రాము ఆశీస్సులు అందించారు. మంచి ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఎంత మంచి కార్యక్రమాలు జరుగుతాయో నేడు రాష్ట్రంలో చూస్తున్నామన్నారు.

జననాల రేటు తగ్గిన నేపథ్యంలో, మారుతున్న ప్రపంచీకరణదృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు ఇటీవల ప్రవేశపెట్టిన ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే... ముగ్గురు ముద్దు అనే కొత్త పాలసీపై ప్రజలు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ అహింసా సేవా హాస్పిటల్ ఈవో కందుల గోపాలరావు, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్, ఘంటసాల సత్రం చైర్మన్ గంటసాల అరవింద్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ధార్మిక సంస్థల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కి కోర్టు లో చుక్కెదురు

- గుండ్లపాడు జంట హత్యల కేసు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన గురజాల కోర్టు
- కేసు తీవ్రత దృష్ట్యా బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం
- గతేడాది జరిగిన ఈ హత్యల కేసులో ఏ-7 నిందితుడిగా ఉన్న వెంకట్రామిరెడ్డి
- కోర్టు తీర్పుతో జైలులోనే కొనసాగనున్న వెంకట్రామిరెడ్డి



జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 11;

పల్నాడు జిల్లా గుండ్లపాడులో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కి న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను గురజాల కోర్టు సోమవారం కొట్టివేసింది. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేయలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. గత ఏడాది వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. తెలంగాణలోని హుజూర్‌నగర్‌లో ఒక వివాహానికి హాజరై బైక్‌పై తిరిగి వస్తుండగా, వెల్దుర్తి మండలం బొదిలవీడు సమీపంలో వారిని వాహనంతో ఢీకొట్టి హతమార్చారు.

ఈ హత్యల వెనుక పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని ఆరోపణలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ కేసులో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఏ-7 నిందితుడిగా ఉన్నారు. ఆయన తరపున దాఖలైన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన గురజాల కోర్టు, కేసు పూర్వాపరాలను, గాంభీర్యాన్ని దృష్టిలో ఉంచుకొని బెయిల్‌ను తిరస్కరించింది. తాజా తీర్పుతో వెంకట్రామిరెడ్డి ఇక జైలు లోనే కొనసాగనున్నారు.

# గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మార్చి.11.

ది. 10.03.2026 రాత్రి గుడివాడ మండలం మల్లాయపాలెం పంచాయతీ పరిధిలోని టెడ్కో కాలనీ జ-145 బ్లాక్, మొదటి అంతస్థులోని ఒక ఇంటిలో కొందరు వ్యక్తులు =777, రెడీ ఎక్స్చేంజ్ ఎ ఈ పిల్ల ద్వారా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు రహస్య సమాచారం అందడంతో గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్.చంటిబాబు సిబ్బంది మరియు మధ్యవర్తుల సమక్షంలో దాడి నిర్వహించారు. దాడి సమయంలో అక్కడ బెట్టింగ్ నిర్వహిస్తూ ఉన్న 5 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.1,05,000/-నగదు, 8 మొబైల్ ఫోన్లు మరియు బెట్టింగ్ లావాదేవీలకు సంబంధించిన వాట్సాప్ /ఫోన్‌పే స్క్రీన్ షాట్లు స్వాధీనం చేసుకున్నారు.



**అరెస్ట్ చేయబడిన ముద్దాయిల వివరాలు:**

ఏ-1: కలిపిండి శివ ఏ మసాలా శివ, తండ్రి పేరు రాంబాబు, వయసు 36 సంవత్సరాలు, కులం కొప్పుల వెలమ, కాకతీయ నగర్, 3వ లైన్, గుడివాడ.

ఎ-2: నూకారపు భాను ప్రసాద్, తండ్రి పేరు అప్పారావు, వయసు 42 సంవత్సరాలు, కులం కొప్పుల వెలమ, నీలామహల్ రోడ్డు, గుడివాడ.

ఏ-3: మండాది కనక మహేష్, తండ్రి పేరు పాపినాయుడు, వయసు 37 సంవత్సరాలు, కులం కొప్పుల వెలమ, బేతవోలు, గుడివాడ,

ఏ-4: బోయిన కృష్ణ అజయ్ బాబు, తండ్రి పేరు వెంకటేశ్వరరావు, వయసు 36 సంవత్సరాలు, కులం కాపు, వలివర్తిపాడు పంచాయతీ, గుడివాడ మండలం.

ఎ-5: మామిడి కిరణ్ ఏ వంశీ కిరణ్, తండ్రి పేరు వెంకట రమణ, వయసు 36 సంవత్సరాలు, కులం కళింగ, మండవల్లి మండలం, ఏలూరు జిల్లా.

ఈ కేసులో ఇప్పటివరకు లభించిన సాక్ష్యాధారాలు ద్వారా మొత్తం 17 మంది ముద్దాయిలను గుర్తించటం జరిగింది వారిలో ఎ-1 నుండి ఎ-5 వరకు ముద్దాయిలను అరెస్ట్ చేయటం అయినది. మరియు ఇందులో పాత్ర ఉన్న మరో 92 మంది ముద్దాయిలను త్వరలోనే అరెస్ట్ చేయటం జరుగుతుంది సీజ్ చేయబడిన మొబైల్ ఫోన్లను ఫోరెన్సిక్ అనాలసిస్కు పంపించి, అందులోని డేటా మరియు డిలీట్ చేసిన సమాచారాన్ని కూడా పూర్తిస్థాయిలో పరిశీలించి, అందులో వచ్చిన వివరాల ఆధారంగా ఈ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఇన్వాల్వ్ అయిన వారందరిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఈకేసు దర్యాప్తులో సమర్ధవంతంగా పని చేసిన తాలూకా ఎస్సైనంబూరిచంటిబాబుఇతరసిబ్బందినిఉన్నతాధికారులు రివార్డ్ తో అభినందించారు.


# ఆటో డ్రైవర్ ను అభినందించిన పోలీస్ అధికారులు

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 11



నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ నాగార్జునసాగర్ విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొప్పునూరు గ్రామానికి చెందిన ఎలుక అశోక్ వృత్తి ఆటో డ్రైవర్ ... మాచర్ల నుండి నాగార్జునసాగర్ వీపీ సౌత్ కు సర్వీస్ చేస్తూ వస్తుండగా విపి సౌత్ ఫిల్టర్ హౌస్ సమీపంలో రోడ్డు పై సెల్ఫోన్ కనిపించింది... ఎలుక అశోక్ చదువుకున్నవాడు కావడంతో పరుల సొమ్ము పాము వంటిది ని గ్రహించి తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ అప్పగించి తన యొక్క నిజాయితీ చాటుకున్నాడు.. 15 వేల రూపాయల విలువ చేసే ఫోను పోలీసులకు అప్పగించడంతో నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్ ఎస్సై అశోక్ మరియు రైటర్ బి .సోమయ్య , కానిస్టేబుల్ స్ .రామరాజువెంటనే ఆటో డ్రైవర్ యొక్క నిజాయితీ మెచ్చుకున్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత డొల్ల



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 11:

కడపజిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 27 వతేది నుంచి ప్రారంభం కానున్నాయి

ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణ మండపం దగ్గర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

పనుల్లో నాణ్యత లోపం కనిపిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కళ్యాణ మండపం దగ్గర పనుల నిమిత్తం వచ్చే వారికోసం అన్నం చేయడానికి బాయిలర్ ఏర్పాటు చేయడానికి రూము ఏర్పాటు చేస్తున్నారు.

నిర్మాణం పనుల్లో నాణ్యత లోపం కనిపిస్తుంది బేస్మెంట్ లెవల్ కు కింద పనులు చేసేటప్పుడు ఫ్లోరింగ్ కుంగిపోకుండా ఇటుకలతో గానీ లేదా కంకరవేస్తే కుంగిపోదు అలా కాకుండా ఇసుక మాత్రం వేసి ఫ్లోరింగ్ వేస్తుండడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా కాంట్రాక్టర్లు నాణ్యత లోపం పనులు చేస్తున్నారని భక్తులు విమర్శలు చేస్తున్నారు.

అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి

# బలభద్రపురంలో భూగర్భ వారాహి మాత ఆలయం 15న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:11



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని తోటలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భూగర్భ వారాహి మాత ఆలయం నిర్మాణం జరుగుతోంది. భూగర్భంలో ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించడం ఈ ప్రాంతంలో విశేషంగా నిలుస్తోంది. ఈ నెల 15వ తేదీ ఆదివారం వారాహి మాత దివ్యమంగళ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే పూజా కార్యక్రమాలు వేదపండితులమంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయాన్ని అద్భుతమైన శిల్పకళాతో నిర్మిస్తున్నారు. ఆలయంలోకి అడుగుపెట్టిన ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నారు. వారాహి మాత రాతి విగ్రహం మరియు ఉత్సవ విగ్రహాన్ని బలభద్రపురం గ్రామంలో భక్తుల దర్శనార్థం ఘనంగా ఊరేగించారు.

ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని భక్తి భావంతో దర్శించుకున్నారు.

ఆలయ నిర్మాణం కోసం గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తూ సహకరిస్తున్నారుని కమిటి వారు తెలిపారు

ఈ నెల 15న జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఈనెల 22న సీఎం చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
## - మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**జనసముద్రం న్యూస్, కోహెడ 11: (కోహెడ ప్రసాద్ రావు)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.బుధవారం రోజున హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు, 2 స్ట్రాబెలర్స్( గడ్డిని కట్టకట్టే యంత్రాలు) వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22వ తేదీన నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని

ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా



నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు.

వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు.

అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల త్యాగం, గొప్పతనాన్ని స్మరించుకునే దిశగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఘనంగా సత్కారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ కార్యక్రమంలో భాగంగా సిరిధాన్యాలతో తయారుచేసిన పోషకాహార స్టాల్స్‌ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజు ప్రారంభించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజానికి విశేష సేవలు అందిస్తున్న మహిళలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కూటమి నాయకులు సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు.



స్త్రీ లేనిదే సృష్టి లేదని, స్త్రీ లేకుండా ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. మహిళల గొప్పతనం, త్యాగాన్ని స్మరించుకునే దిశగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయమహిళాదినోత్సవాన్నినిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆర్థిక, సామాజిక రంగాలతో పాటు యుద్ధ రంగంలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఒక శతాబ్దం క్రితం మహిళలకు సరైన హక్కులు లేని పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. తక్కువ పనిగంటలు, ఎక్కువ జీతం, ఓటు హక్కు కోసం రష్యాలో మహిళలు ఉద్యమించిన నేపథ్యంలో మహిళా దినోత్సవానికి ఆరంభం ఏర్పడిందన్నారు. 1909లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని గుర్తించి ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిందని వివరించారు.

స్వాతంత్ర్యం ముందు మహిళలకు ఓటు హక్కు లేకపోయిందని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించబడిందని చెప్పారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ప్రపంచాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి, రాజకీయంగా ఎదగాలి, ఆస్తి హక్కు కలిగి ఉండాలని నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్ణయించారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడిందని చెప్పారు.

తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డ్వాక్రా వ్యవస్థను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక బలాన్ని కల్పించే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం వాజపేయి ఆ కార్యక్రమాలను మరింత విస్తరించారని అన్నారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ స్వయం ఉపాధి సంఘాల ద్వారా మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.

# సర్వీస్ కోటాలో ఉన్నత వైద్య విద్యకు తిరుపతి రుయా కు డాక్టర్ రాజశేఖర్

**తిరుపతి జనసముద్రం న్యూస్ మార్చి 11**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ రాజశేఖర్ ప్రజలకుచేసిన సేవ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో ఐదు సంవత్సరాల పైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రాజశేఖర్ తిరుపతి ఎస్. వి. మెడికల్ కాలేజీలో ఉన్నత పై చదువులు పీ.జీ చదువులు వైద్య విద్యను అభ్యసించడానికి వెళుతుండటం వలన వైద్య సిబ్బంది ఆయనకు ఘన సన్మాన సభ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆయన తక్కువ సమయంలో జిల్లా స్థాయిలో అవార్డు అందుకున్నారని సుమారు వివిధ ఆపరేషన్లుదాదాపు 500 ఆపరేషన్లు నిర్వహించారని 215 కాన్పులు చేశారని ముక్కా వారి పల్లి ప్రభుత్వ వైద్యశాల అంటే ఒక మంచి గుర్తింపు తెచ్చారని ఆ వైద్యశాలలో డాక్టర్ రాజశేఖర్ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించారని సుదూర ప్రాంతాల ఎస్టి కాలనీ వాసులను ఎంచుకొని గ్రామీణులకు 104 ద్వారా వివిధ వ్యాధులకుఉచిత వైద్యం అందించిన ఘనత ఆయనకే దక్కిందని పేద కుటుంబాల నుండి ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు అయిన వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి వారికి సమాచారం అందించి వారి ద్వారా వారి చేతుల మీదుగా డాక్టర్ రాజశేఖర్ సమక్షంలో నగదు సహాయం అందింప చేయడం డాక్టర్ రాజశేఖర్ చేస్తున్న వైద్య సేవలకు ప్రత్యేక గుర్తింపు పొందడం ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందించడానికి

పై చదువులు కు వెళుతున్న ఆయనకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం అంతర్జాతీయ సేవా ఆశ్రమం బృందం ప్రత్యేక ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఆయన చేసిన సేవలు గురించి ఆయనను వైద్య సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్



గురు మహేష్, డాక్టర్ దేవేంద్ర రెడ్డి, డాక్టర్ నవీన్, డాక్టర్ దీప, డాక్టర్ రూప, సురేంద్ర రాజు, వైద్య సిబ్బంది రవి ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సమాజానికి ఆదర్శంగా ఉండాలి:
## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మార్చి 11**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరిష్ పి.ఐపిఎస్ఆదేశాలమేరకుటౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు మరియు కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

ప్రజల రక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు మరియు ఉద్యోగులుసమాజానికిఆదర్శంగా ఉండాలని తెలిపారు.

రెండు చక్రాల వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ పెట్టుకోవాలని పోలీసులు సూచించారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ . అరుణ్ కుమార్, టౌన్ ఎస్ఐ షాకీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా గ్రాసిమ్ టీమ్: విజయవంతమైన మాక్ డ్రిల్

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:11**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం గ్రాసిమ్ ఇండస్ట్రీస్,బలభద్రపురం గ్రామంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మరియు సురక్షా అవగాహనను పెంపొందించేందుకు ఆన్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ డ్రిల్‌లో భాగంగా హైడ్రోజన్ బ్యాంక్ ప్రాంతంలో హైడ్రోజన్ అగ్ని ప్రమాదం సంభవించినట్లు సిమ్యులేషన్ నిర్వహించారు. అనంతరం ప్లాంట్‌లోని అన్ని విభాగాల ఉద్యోగులను సురక్షితంగా మరియు పద్ధతిగా పూర్తి స్థాయి సైట్ ఎవాక్యుయేషన్ చేయడం జరిగింది.

ఈ వ్యాయామం ద్వారా ప్లాంట్ అత్యవసర ప్రతిస్పందన విధానాల పనితీరు, వివిధ విభాగాల మధ్య సమన్వయం మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించడానికి అవకాశం లభించింది.

ఈ మాక్ డ్రిల్‌ను తూర్పు గోదావరి & ఏలూరు జిల్లాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ కె. కృష్ణమూర్తి గారి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఫైర్ ఆఫీసర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, గ్రాసిమ్ టెక్నికల్ హెడ్ శ్రీనివాసన్, హెచ్ఆర్ హెడ్ వి. విజయ్ కార్తిక్, సిఎస్ఆర్ హెడ్ ముని భాస్కర్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ ఫణి కార్తిక్ తదితరులతో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ కె. కృష్ణమూర్తి గారు సంస్థ అత్యవసర సిద్ధతను అభినందిస్తూ, భవిష్యత్తులో అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు విలువైన సూచనలు అందించారు.

ఇలాంటి మాక్ డ్రిల్లులు ఉద్యోగుల భద్రతను నిర్ధారించడంలో, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయాన్ని మెరుగుపరచడంలో మరియు పరిశ్రమలో ఉన్నత స్థాయి భద్రతా ప్రమాణాలను కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# భక్తి పారవశ్యంలో వారాహి మాత దివ్య విగ్రహం ఊరేగింపు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ వారాహి మాత ఆలయంలో ప్రతిష్టించబోయే వారాహి మాత దివ్య విగ్రహాన్ని భక్తుల దర్శనార్థం గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి హారతులు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఊరేగింపు సమయంలో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ నెల 15వ తేదీ ఆదివారం నాడు వారాహి మాత విగ్రహ ప్రతిష్టతో పాటు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఈ నెల 12వ తేదీ గురువారం నుండి వివిధ పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా విద్యార్థులకు పెన్ను పెన్సిళ్లు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 11**

మల్కాజిగిరి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ వారు చేసిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయంగ ఉంది పరీక్షల సమయంలో సుమారు 500 మందికి పైగా విద్యార్థులకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు మరియు పెన్సిళ్లు పంపిణీ చేయడం వారికి ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలిపారు ఇందులో పాల్గొన్నవారు ఈస్ట్ ఆనంద్‌బాగ్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. కపిల్, సతీష్, సంపత్ గౌడ్, శ్రీరామ్ యాదవ్, సంతోష్, రామ్ దాస్, గణేష్, రాజు, అమర్, అజయ్, కిషోర్, సురేష్ సింగ్, భాస్కర్ మరియు ఇతరులు పాల్గొన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని తెలిపారు




# రూ.20 లక్షల అంచనా వ్యయంతో....
## కూనవరం గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరుమండలంలోని కూనవరం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల అంచనా వ్యయంతో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్ , ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏ ఇ సాయి తేజ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ అరుంధతి , మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , కూనవరం సర్పంచ్ కోటం మనోజ్ కుమార్ , అలాగే వార్డు సభ్యులు బర్ల శ్వేతన్ , శివచరణ్ , కృష్ణవంశీ, గుండె దేవ, మడకం అనుష , లోకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, ఉపేందర్ , శ్రీను , డి. శ్రీను , పోలమూరి రాజు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య ,త్రిమూర్తులు పాల్వంచ శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram